# [illegible]



[illegible]

[ "వాడు నా కొడుకు కాడు !" అన్నాడు తండ్రి. అతనికీ అభిమానం ఉన్నది. కాని సమయం వచ్చినప్పుడు.........]

ఆరోజు రాంబాబు ముఖంలో అలసట ప్రస్ఫుటమవుతోంది. అతను నిదాన్గా ఇంటికొచ్చాడు. రాధ గదిలోకి వెళ్ళాడు. ఆమెను చూస్తుంటే, మరచి పోవా లనుకుంటూన్న బాధ మళ్ళీ గుర్తుకొస్తూంది. ఆమె మంచందగ్గరగా వెళ్ళాడు.

"ఒంట్లో ఎలాఉంది రాధా ?"

"మీ దురదృష్టంకొద్దీ ఇంకా నాలుగు రోజుల పాటు బ్రతుకుతాను."

"రాధా!"

"మిమ్మల్ని ఇన్నాళ్ళూ బాధపెట్టాను. నన్ను పెళ్ళిచేసుకుని మీరు సుఖపడిం దేమీ లేదు."

అతను మాట్లాడలేదు.

"ప్రేమించారు. పెంచి పెద్దచేసిన కన్న తండ్రిని కాదని నన్ను పెళ్ళిచేసుకున్నారు. దేవుడికి దయలేదు. రోగిష్ఠిగా తయారయ్యాను. వచ్చే జీతమంతా నా జబ్బే తినేస్తూంది. మనమధ్య సుఖం దూరమై రెండు సంవత్సరాలైపోయింది కదండీ!"

"ఎందుకు రాధా ఇప్పు డివన్నీ !"

"మనవి భలే గమ్మత్తయిన జీవితాలు. మీకూ, నాకూ మధ్యనున్న స్నేహం ప్రేమగా మారడమే ప్రమాదమయింది రాం ! అయిపోయింది. ఇంక ఆట్టే రోజులు బ్రతకను. బ్రతికున్నన్నాళ్ళూ మిమ్మల్ని బాధపెట్టాను. కొందరి జీవితాలు విచిత్రంగా ఉంటాయి. వాళ్ళు సుఖపడలేరు సరికదా ఎదుటివాళ్ళనీ సుఖపడనివ్వరు. నన్నెందుకిలా సృష్టించాడు దేవుడు ?" ఆమె ఆయాసపడుతూనే చెప్పింది.

"అధికంగా మాట్లాడకు రాధా .... డాక్టరు చెప్పారు నీకేం ఫర్వాలేదని."

ఆమె పేలవంగా నవ్వింది.

"అది వాళ్ళ వృత్తి ధర్మం ! అలా చెప్పకపోతే రాబడికి నోచుకోలేరు. క్షయంటే మాటలతో తగ్గే రోగం కాదు. దానికితోడు గుండె బలహీనత. ఏ క్షణం ఎలాంటిదో ఆ డాక్టర్ల కేం తెలుసు ? .... త్వరగా చచ్చిపోవాలనే వుంది నాకు."

"రాధా ! నన్నెందు కిలా ఏడిపిస్తావ్ ?"

"అలవాటై పోయింది. మన కేక్షణాన్న పెళ్ళయిందోకాని ఇద్దరమూ ఏడుస్తూనే ఉన్నాం."

"నువ్వు ధైర్యంగా ఉంటే నాకే దిగులూ ఉండదు రాధా ! అన్నీ జయించినవాడిలా తిరుగతాను. నిజం."

"మిమ్మల్ని మీరే వంచించుకుంటా రెందుకూ ? నాగురించే కదా కలసివున్న మీ కుటుంబంలో కలతలు రేగాయి. నా గురించేకదా దేవుడిలాటి మీ నాన్న మిమ్మల్ని కసిరికొట్టింది. నా గురించే—"

"రాధా ! నా మనస్సు పాడుచెయ్యకు. నా కెవ్వరూ లేరు. ఎవ్వరూ అక్కర్లేదు. నువ్వు—నువ్వు చాలు నాకు."

"తొలి రోజుల్లో సరిగ్గా ఇలాగే అన్నారు. ఇంనాడూ అంటున్నారు. అయితే ఈ మాటు కేవలం నన్ను సుఖ్యపెట్టడానికే. తెలుసు. నిజం చెప్పండి. మీకు నామీద కోపంలేదూ ?"

"ఛ .... ఛ .... అదేం మాటలు రాధా !"

"దాచకండి రాం ! నేను మనసులు చదవ గలను."

"నీకిది భావ్యంకాదు రాధా ! నాకు శాంతి లేకుండా చేస్తున్నావ్."

"పాపిష్ఠిదాన్ని....అందుకే అనుకుంటాను చావు త్వరగా వస్తే బావుండని."

"రాధా !"

కాస్త బిగ్గరగా అరిచాడు. అతనికి కోపం వచ్చింది. విసురుగా గది వదలి వాబోయాడు. కాని—

రాధ విపరీతంగా దగ్గుతుంది. ముఖం ఎర్రపడింది. ఊపిరాడటంలేదు. ఆయాసం అధికమయ్యింది.

రాంబాబు భయపడ్డాడు. గ్లాసులో నీళ్ళుపోసి ఆమెకు పట్టించాడు. కాస్త దగ్గు తగ్గింతర్వాత మందు కలిపి ఇచ్చాడు.

"ముందు ఈ మందు పుచ్చుకో రాధా !"

ఆమె కన్నీళ్ళు పెట్టుకుంది.

"ఛా .... ఏడుస్తా వెందుకు రాధా ! విసుక్కున్నాననా ?" జాలిగా అడిగాడు.

"క్షణక్షణానికి మారిపోతుంటాను. ఎందుకో చెప్పలేను. మీరు చేస్తూన్న సేవకి మరో జన్మలో కూడా ఋణపడి ఉంటాను! నేను అదృష్టవంతురాలనని మురిసిపోతూంటాను. క్షయరోగి దగ్గరెవరూ ఉండకూడదు. రేపో మాపో అన్న ప్రాణిని ఎవ్వరూ ఆదరించరాదు. ఇది జరుగుతున్న సత్యం. నా గురించి అన్నీ మరచిపోతున్నారు మీరు."

"వయస్సువచ్చినా నువ్వింకా పసిపిల్లవే రాధా! నాకోసం నువ్వు చేసిన త్యాగం మరచి నన్ను ఆకాశానికి ఎత్తేస్తున్నావ్. నువ్వూ నీవాళ్ళ సందర్శి వదులుకుని నన్ను చేసుకున్నావ్. ఆడపిల్లవు ఇంత ధైర్యం కేవలం నాగురించి చేశావంటే నీకన్నా గొప్పవాళ్ళెవరు ?" అన్నాడతను.

అంత బాధలోనూ ఆమె నవ్వేసింది.

"ఒకళ్ళనొకళ్ళం పొగుడుకుంటూనే ఉన్నాం ఇన్నాళ్ళ .... అన్నట్టు అడగడం మరిచాను. మీ కెళ్ళిన పనేమయింది ?"

"మామూలే."

"అంటే."

"నెలాఖరు రోజుల్లో ఎవ ఇవ్వగలరు రాధా ?"

"పోనిండి. అదీ ఒకందుకు మంచిదే. ఎక్కడలేని డబ్బూ నా రోగానికే పెట్టేస్తున్నారు."

"అదిగో మళ్ళీ అదేమాట అంటున్నావ్. నీ మందులకి నువ్వనుకున్నంత డబ్బు కావడంలేదు."

"అన్ని వ్యాధుల్నీ తలదన్నిన వ్యాధి ! అలాంటిది తబ్బింతైనా మింగేస్తుందని నాకు తెలియదనుకుంటే ఇంతకంటె పొరబాటు ఉండదు రాం!"

"రోజురోజుకీ నీతో అనుమానం పెరిగిపోతోంది ప్రతిదీ నీ కంటికి పెడంగా కనిపిస్తుంది. ఎందుకంత దిగజారిపోతావ్ ?"

ఆమె మౌనంగా ఉండిపోయింది.

"నువ్వు ధైర్యంగా ఉంటే చాలు నాకు. చెప్పకూడదు కాని రాధా—నువ్విలా మాటాడ్తూంటే నాకేదో భయంగా ఉంటుంది. చిన్నప్పట్నుంచీ నేను దేనికీ జంకేవాణ్ణి కాను. అలాంటిది విన్నా, నీ మాటల్ని చూస్తూంటే—" అతని గొంతుక జీర పోయింది.

"నువ్వు బ్రతకాలి రాధా ! నాకోసం నువ్వు బ్రతుకుతావ్" అని అతను ఆ గదినుంచి బయట కొచ్చాడు.

రాధకళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. ఆమెకు తెలుసు తన పరిస్థితి .... ఇంకా ఎన్నాళ్ళో వెలగదు ఈ జ్యోతి !

—రాంబాబు బజారువైపు నడుస్తున్నాడు. ప్రస్తుతం అతని క్కావలసింది రాధ టానిక్కుల నిమిత్తం డబ్బు. వారంరోజుల్నుంచీ సెలవులో ఉన్నాడు. కనుపించిన ప్రతివాడినీ నోరువిప్పి అప్పడిగాడు. అందరిదగ్గరా లేదనేవదం నాడుక్కైపోయింది. ఉన్న కొద్దిపాటి స్నేహితులు చాలీచాలని జీతాలమధ్య జీవితాలు గడుపుతున్నారాయె... వాళ్ళేం యిస్తారు ?

దూరాన రైల్వేస్టేషన్లో ఏదో రైలు గట్టిగా కూతపెట్టింది.

ఒక్కోసారి రాంబాబు గమ్మత్తుగా తర్కించుకుంటాడు. తనేదో పొరపాటు చేశానని అనుకుంటాడు. కాదని వెంటనే సమర్థించుకుంటాడు.

ఒక చిన్న మలుపు అతని జీవితాన్ని మార్చివేసిది. రాధని పెళ్ళి చేసుకోడం ఎవ్వరికీ ఇష్టం లేదు.

నాన్న పాతకాలపు మనిషి. తల్లిలేని లోపాన్ని తన పెంపకంతో దాదాపు దూరంచేశాడు. ప్రతి తండ్రికీ ఉన్నట్టే ఆయనకూ రాంబాబుపైన కొన్ని ఆశలు ఉన్నాయి. అటు రాంబాబుకి కూడా వ్యక్తిగా కొంత స్వాతంత్ర్య ముంటుంది. ఈ రెంటికీ పొత్తు కుదరలేదు.

రాధనే చేసుకుంటా నన్నాడు ఎప్పుడూ తండ్రి మాట కెదురాడని రాంబాబు !

ఆ అమ్మాయే వద్దన్నాడు నాన్న !

మావయ్య కూతురు పార్వతి అంటే నాన్నకి విపరీతమైన అభిమానం. ప్రాణసమానం. నాన్న, మావయ్య మధ్య రాంబాబు వివాహ విషయం ఎప్పుడో చర్చింపబడింది. పార్వతి రాంబాబుకి తగిన వధువని వాళ్ళ విశ్వయం.

ప్రేమలేని పెళ్ళి పెళ్ళి కాదనే కోవకి చెందుతాడు రాంబాబు. పెళ్ళికి ప్రేమేవిటి పిండాకూడు. పెద్దవాళ్ళ మాటని తలమీద పెట్టుకు పూజించాలంటాడు తండ్రి.

ఇక్కడే తండ్రీ, కొడుకుల మధ్య కలతలు రేగాయి. తెగించి రాధనే పెళ్ళి చేసుకున్నాడు రాంబాబు. దాంతో తండ్రీ కొడుకుల అనుబంధం వీటలువారింది.

శేషగిరి అన్నయ్య, సావిత్రక్కయ్య, చెల్లాయి—

(45-వ పేజీ చూడండి)

# అనుబంధం - ఆంతర్యం

(17–వ పేజీ తరువాయి)

వీళ్లందరూ నాన్న · చెప్పుచేతల్లో ఉంటారు. అంతా ఆయనవైపు చేరారు. తనతో మాటా మంచీ తెంచుకున్నారు. ఈ రీత్యా తనవాళ్లందరికీ దూరమయ్యాడు రాంబాబు.

బందరు దగ్గర చిన్న పల్లెటూరు స్వగ్రామం. బందర్లో కాలేజీలో చదివాడు. అక్కడే రాధతో పరిచయ మయ్యింది.

అటు రాధ విషయం సరిగ్గా యిలాగే ఉంది. చిన్నాన్న ఆమెను పెంచాడు. ఆయన మాట కాదని రాంబాబుని చేసుకుంది.

ఇద్దరూ పెద్దవాళ్ల మాటల్ని త్రోసిరాజన్నారు. గుళ్లో పెళ్లి చేసుకున్నారు. పెళ్లి పెద్దలుగా తోటి విద్యార్థిబృందమే నిలచింది. ఒక ప్రముఖ సంఘసేవకుని చేతిమీదుగా తమ పెళ్లి జరిగిపోయింది.

చాలమంది అభినందించారు. ఇలాంటి ఆదర్శ వివాహాలు ముందు ముందు యింకా జరగాలని ఉపన్యాసా లిచ్చారు.

ఇక్కడ్నుంచే నూతన అధ్యాయం కాస్త ఘాటీగా ప్రారంభమయింది. కాలేజీ విడిచిపెట్టం తర్వాత స్వంత యింటికి వెళ్లడానికి అర్హత కాస్తా పోయింది. స్వయంగా పెళ్లి చేసుకున్నవాళ్ళు స్వయంగానే జీవించడం నేర్చుకోవాలని, కనీసం ఆయింటి గుమ్మం కూడా తొక్కడానికి వీల్లేదని శాసించారు.

జీవితంలో ప్రశ్నార్థకం కొట్టొచ్చినట్టు నిలబడి భయపెట్టింది.

కొన్నాళ్ళు ట్యూషన్లు చెప్పుకుని జీవించారు. ఆతర్వాత రాంబాబు అదృష్టంకొద్దీ, ఒక మిత్రుని ద్వారా యీ గుంటూర్లో పుగాకు కంపెనీలో ఉద్యోగం సంపాయించుకున్నాడు. మళ్లీఅక్కడ్నుంచి సుఖం వాళ్లకు దగ్గరయింది. అలా సంవత్సరం గిర్రున తిరిగిందో లేదో .... రాధకి క్షయ వ్యాధి దాపురించింది. మొదట్లో క్షయ అనుకోలేదు. ఉపేక్షించారు. రానురాను ఆ వ్యాధి తీవ్ర రూపం దాల్చింది. గుండెను తినేసిం దన్నారు. గత రెండు సంవత్సరాల నుంచీ రాధ బయట తిరగడం నోచుకోలేదు. ఆ గది నాలుగు గోడల మధ్యనే గడుపుతుంది. ఎన్నెన్నో మందులు వాడారు, వాడుతున్నారు. అంతా ముంచుకొచ్చిం తర్వాత ఏంచేస్తే మాత్రం ఏం లాభం ?

—"ఒరే రాంబాబూ !" తన నెవరో పిలిచారు.

వెనుదిరిగి చూశాడు.

ముకుందం ఆగమన్నట్టు చెయ్యూపాడు. రాంబాబు అతని హఠాత్ రాకకు ఆశ్చర్యపోతూ అక్కడే నిలబడ్డాడు. ముకుందం అతన్ని చేరుకున్నాడు.

"అబ్బ చాలా మారిపోయావురా ?" అన్నాడు.

రాంబాబు అదోవిధంగా నవ్వాడు.

ముకుందం బలవంతంమీద యిద్దరూ కాఫీ హొటల్లో అడుగుపెట్టారు. కాఫీ తాగుతూ—

"ఇంత హఠాత్తుగా ఊడిపడ్డావేరా ?"

"ఆఫీసు పనిమీద వచ్చా బ్రదర్. పనైపోయింది ఇంక వెళ్లిపోదా మనుకున్నంతలో నువ్వు కనిపించావ్ .... ఆ .... అన్నట్టు రాధాదేవిగారికెలా ఉంది ?"

"మామూలే."

"లోకంలో ఉన్న విషాదమంతా నువ్వే భరిస్తున్నావేమో ననిపిస్తుంది. ప్రేమించి పెళ్లి చేసుకుని ఆదర్శవంతుడ వయ్యేంతవరకూ బాగానే ఉంది. కాని నీకిన్ని యిబ్బందులు దాపురించడం మాత్రం టూ మిజరబుల్. ... "

మళ్లీ ముకుందమే అన్నాడు.

"అయినా నిన్ను అభినందిస్తున్నా. స్వతంత్రంగా ఆలోచించే పాటి బుద్ధి బలమూ, ధైర్యమూ ప్రతివాడికీ ఉండవ్. పొగడ్తనుకోమాకు. నా విషయమే తీసుకో. కుసుమంటే ప్రాణం పెట్టేవాడ్ని. పెళ్లిమాట దగ్గర మాత్రం నాన్నకి లొంగిపోయాను."

"ఇప్పు డివన్నీ ఎందుకులే ముకుందం!"

ఇంతలో ముకుందాని కేదో జ్ఞాపకానికి వచ్చింది కాబోలు—

"హారి నా మతిమరుపు మండా ! అసలు విషయం చెప్పడం మరిచి ఏవిటేవిటో మాటాడేస్తున్నా. నీకిది తెలుసా. రేపు పదిహేడో తారీఖున మీ చెల్లాయి పెళ్లి !"

రాంబాబు ఉలిక్కిపడి ముకుందం వంక ఆశ్చర్యంగా చూశాడు.

"వివాలకం చూస్తుంటేనే తెలుస్తుంది. అంటే నీవరకూ యీ విషయం రాలేదన్నమాట. ఏం తండ్రిని సంపాయించుకున్నావ్‌రా — ఎంత దారుణం !"

"ఇంత ముందు ముందు చూడవలసినవి చాలా వున్నాయ్" అన్నాడు రాంబాబు కళ్ళనిండా నీళ్ళు నింపుకొని.

"వరుడు కాకినాడలో మెడిసిన్ చదువుతున్నాట్ట. కట్న మదీ జాస్తిగానే ముట్టచెప్తున్నారట్లే ఉంది."

"ఆఖరికి చెల్లాయి పెళ్లి కూడా చూడనోచుకోలేని దౌర్భాగ్యానికి దిగజారాను ముకుందం."

"అదేంమాట ! నిన్ను వాళ్ళు పిలవకపోతేనేం. వెళ్లటానికి నీకు హక్కుందికదా. అయినా మీనాన్న కింత పట్టుదల పనికిరాదురా !"

"ప్రేమించి పెళ్లి చేసుకోడం తప్పా ?"

"మీనాన్న, మానాన్నలాటి వాళ్ళందరికీ తప్పే మరి ! తల గొట్టేసినంత పని. ఇదంతా చాదస్తంరా రాం ! మన మేనైనా అంటే అదిగో 'మాట మీరిపోతున్నార' ని అభాండం—సాగనీ .... వీళ్ల రాచరికం ఎన్నాళ్ళు సాగుతుందో .... సరే మరి. నాకు బండికి టయమవుతుంది. వస్తా .... పెళ్లికి మాత్రం తప్పకుండా రా" అంటూ బిల్లు చెల్లించి రిక్షా ఎక్కి వెళ్లిపోయాడు ముకుందం.

రాంబాబు మనస్సు చివుక్కుమంది. రక్త సంబంధాన్ని సైతం త్రెంచివెయ్యటానికి నాన్న మనసెలా ఒప్పింది ? ఆయన ఉద్దేశ్యంలో రాంబాబు పెద్ద తప్పే చెయ్యవచ్చు. అంత మాత్రాన చెల్లి పెళ్లి విషయం కనీసం తెలియజేయటానికూడా తగనివాడా ? రాంబాబు హృదయంలో అతని తండ్రిమీద విపరీతమైన కోపం వచ్చింది. ఇదంతా ఆయన మూర్ఖత్వం, వయస్సు వచ్చినంత మాత్రాన మంచీ — చెడ్డలు నిర్ణయించడం తెలిక్కాదు. ఏమైనా సరే చెల్లాయి పెళ్లి చూడవలసిందేనని నిశ్చయించుకున్నాడు.

* * *

"ఎక్కడి కెళ్లారూ ?"

" .... .... ..... ...... "

"ఈ నాలుగు రోజుల్నుంచీ మీ రదోలా ఉంటున్నారు. డబ్బు గురించి బెంగ పెట్టుకుంటున్నారా?

"లేదు."

"కాదు. నాకు తెలును. డబ్బుకోసం కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయినా యింకా మందులతో పనేవిటండి మీ పిచ్చిగాని !"

"రాధా ! పదేపదే యీ ధోరణితో నన్ను వినిగించేస్తున్నావ్. నా పాట్లేవో నే పడ్తాను. నువ్వు మాటాడకు దయవుంచి."

"మీకు భారమైపోయాను."

"రాధా."

"అవును నిజం. నన్నీ పాడు వ్యాధి త్వరగా తీసుకుని పోయినా ...... "

"అబ్బబ్బ . . నీతో ఏది మాటాడినా చిక్కుగా ఉంది ఉద్రేకం ఎక్కువ నీకు. ఏంచెప్పినా అర్థం చేసుకోలేవు. నీ ప్రాణానికి జరిగే ముప్పు ఏమీ లేదు క్షయకన్నా భయంకరమైన వ్యాధులు నయమయ్యేందుకు ఎన్నో మందులు కనిపెట్టారు. నీ కిష్టమైతే శానిటోరియం—"

రోడ్డుమీద మూగిన జనాన్ని ఆ దారినే పోతున్న ఒక పోలీసు హెచ్. సి. చూచి, అక్కడున్న ఒకరితో:

"ఏమండీ! ఏం జరిగింది?"

ఒకరు :- ఎవరో మత్తుగా త్రాగేసి రోడ్డుమీద పడిపోయాడు మతి లేకుండా.

పోలీసు :- (జనాన్ని తోస్తూ) తప్పుకోండి. తప్పుకోండి. వెధవలు ఎన్నిసార్లు కేసుపెట్టి జరిమానాలు వేయించినా బుద్ధి రాదు.

మరొకరు (పోలీసుతో):- ఓ, తమరా! ఆ త్రాగుబోతు ఎవరో కాదండి. మీ నాన్నగారే.

విక్టర్, (నూచ్ ఖండ్)

డాక్టర్ అగుటకు!

ఇంటియందు పోస్టుద్వారా హోమియోపతి చదువుకొని, ఎం.డి.హెచ్.డిప్లమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వెంటనే వ్రాయుండి

TAGORE HOMOEOPATHIC COLLEGE & HOSPITAL, (APWM), Bahadurgarh, Near Delhi.







# అనుబంధం - ఆంతర్యం

"వద్దు. నా చివర్రోజులు మీ దగ్గరే గడవనివ్వండి. అక్కడ దిక్కుమాలిన చావు నాకొద్దు. మీ పాదాల దగ్గరే చచ్చిపోవాలని ఉంది"

"మాటకు ముందు చావూ చావని నన్ను భయపెడుత్నావ్ రాధా! నేనీ మాటలు వినలేనింకా. సహనం చచ్చిపోతున్నది. నీ ధోరణి నా ప్రాణాలు తీస్తుంది. ఇది నీకు న్యాయంకాదు. జీవితంలో నలిగిపోయాను. నామీద జాలి లేదా రాధా!! అసలే ఓపక్క నాఅన్నవాళ్ళందరికీ దూరమై నరకయాతన అనుభవిస్తున్న నాకు నీవల్ల కూడా సుఖం లేకుండా చెయ్యకు. నన్ను ఏడిపించకు నాకు శాంతి కావాలి రాధా....." అన్నాడు.

రాధ ఆమె ఏడ్పుని దాచిపెట్టుకోడానికి సర్వవిధాలా ప్రయత్నిస్తోంది రెండు క్షణాలు అలాగే నిశ్శబ్దంగా గడిచాయి. రాంబాబు అన్నాడు.

"క్షమించు రాధా. ఏదేదో అన్నాను. నేనేకాదు నువ్వూ నీ వాళ్లకు దూరమయ్యావు ఇలా మనకే నాడు రాసిపెట్టాడో విధాత! ఎప్పటికప్పుడే నిన్ను చూచైనా సర్వం మరచిపోదామనుకుంటాను. ఇది నావల్ల కానిపని. పోనీ ....అన్నీ భరించాల్సివచ్చింది. అటు నాన్న మనసు రోజు రోజుకీ రాయిలా తయారవుతుంది. చెల్లాయిపెళ్ళి జరుగుతుందిట మాటమాత్రానికైనా తెలియచేయలేదు"

"పెళ్లా! సుశీలపెళ్లా"

"అవును. అందరూ నన్ను మరిచిపోయారు. అందరికీకానివాడినయ్యాను"

"రాం!" అంది జాలిగా.

"నాకివేం పెద్ద బాధ కలిగించవు రాధా! చెల్లి పెళ్ళికి వాళ్ళు పిలవకపోయినా వెళ్ళిరాగలను కాని—నువ్వుమాత్రం నవ్వుతూ మాటాడితే చాలు. అన్నీ మరిచిపోతాను"

"మీరనుకునేంత అదృష్టవంతరాలినికాను"

"నాకోసమైనా నవ్వు రాధా"

ఆమె పేలవంగా నవ్వింది.

"నటించలేను. ఇప్పుడనుకుంటున్నాను—మనం మన పెళ్లి విషయంలో ఏదో పొరపాటు చేశామని."

"రాధా"

"నిజంగా పొరపాటే జరిగిపోయింది! ప్రతిఫలం అనుభవించకతప్పదు రాం! అనుభవించాలి అంతే" ఆమె కళ్ళు గట్టిగా మూసుకుని అంది

రాంబాబు ఆగదినుంచి బయటకొచ్చాడు. హాల్లో మంచంవాల్చి కూర్చోబోయాడు. అదే సమయంలో ఆఫీసు జవాను రాజన్న వచ్చాడు

"మీకోసం ఎవరో ఆడంగులొచ్చారు బాబు. కంపెనీకాడికి వస్తే తమరు సెలవులో వుండారని చెప్పాను. ఇల్లు చూపించమంటె ఎంటెట్టుకొచ్చాను. రమ్మంటారా?" అన్నాడు రాజన్న.

"నాకోసమా? ఆడవాళ్లా!" ఆశ్చర్యపోయాడు రాంబాబు

"అవును రమ్మంటారా?" అని రాజన్న అడుగుతుండగానే ఆమె లోపలికి వచ్చింది రాంబాబు ఆమెను చూచాడు. క్షణంసేపు అతనినోటినుంచి మాట రాలేదు. ఆనందానికి చిహ్నంగా కళ్ళు కన్నీటితో నిండిపోయాయి వచ్చినావిడ రాంబాబుని ప్రేమగా చూస్తూ గుమ్మందగ్గరే నిలబడింది.

"అక్కా" గావుకేకలాటిది పెట్టాడు రాంబాబు.

"తమ్ముడూ"

"నువ్వా? నాకోసం వచ్చావా?"

"అవును" అందామె నవ్వుతూ.

రాంబాబు ఆమెముందు వాలిపోయాడు. పసిపిల్లాడిలా ఏడిచాడు ఆమె రాంబాబుని లేవనెత్తింది. లాలనగా అతని తల నిమిరింది అతనింకా ఏడుస్తూనే వున్నాడు.

"ఊరుకోరా. . . .తప్పుకదూ" అంది అతని కళ్ళు పైటచెరగుతో తుడుస్తూ

"నువ్వు నిజంగా అమ్మవేనే! అమ్మ నాకోసం స్వర్గంనుంచి పరుగెత్తుకొచ్చింది" అన్నాడు ఏడుపు నాపుకుంటూ

రాజన్న ఆమె తెచ్చుకున్న పెట్టె బేడా యింట్లో పెట్టి వెళ్ళిపోయాడు

"ఎన్నాళ్ళయిందిరా నిన్నుచూచి చాలా చిక్కిపోయావు" అందామె

అతను మాటాడే స్థితిలోలేడు ఏం చెయ్యాలో గూడా తోచలేదు.

"రాధా!.... అక్కయ్య వచ్చింది మా అక్క వచ్చింది రాధా!" అంటూ గబగబా రాధ గదిలోకి వెళ్ళిపోయాడు

"వదిన వచ్చిందా?"

"అవునురాధా. . . . అక్కా. . . ." అని పిలుస్తూ మళ్ళీ హాల్లోకి రాబోయాడు.

సావిత్రి గుమ్మందగ్గరే నిలబడివుంది.

"ఇక్కడేవున్నారా"

"ఇదిగో నా రాధ! పాపం.....లేచే స్థితిలో లేదు"

"కనుపిస్తూనేవుందిగా" అంటూ ఆమె రాధ దగ్గరికి వచ్చింది

రాధ కళ్లలో నీరు నిండాయి.

"రాధకు క్షయ!" రాంబాబు అన్నాడు.

సావిత్రి రాధవైపు జాలిగా చూచింది.

"మేమిన్ని బాధలు పడ్తాంటే సహాయం చెయ్యకపోయినా, సానుభూతైనాచూపేవారు లేరు. అందరూ దూరమయ్యారు. మేం నేరస్థులం. మమ్మల్నంటుకుంటె మైలపడిపోతారు" అన్నాడు కసిగా.

సావిత్రి హాల్లోకి వచ్చేసింది. అతను ఆమెను అనుసరించాడు

"నిన్ను చూస్తూంటే నా గుండె తరుక్కుపోతుందిరా తమ్ముడూ. నీకు చాలా అన్యాయం జరుగుతుంది. చిన్నతనంలో—అల్లరిలో మమ్మల్నందర్నీ మించినవాడనిపించుకున్నావ్. ఎప్పుడూ అల్లరిచేస్తూ, నవ్వుతూ వుండేవాడివి. నీకిన్ని కష్టాలెలా దాపురించాయిరా?" ఎంత వద్దనుకున్నా దుఃఖం ఆగడం లేదామెకు

"నన్నెప్పుడూ అ. .. ంట్టుకుతిరిగేవాడివి. నీపైన మమత చంపుకోలేకపోతున్నా. ఎప్పట్నుంచో నిన్ను చూడాలనుకుంటున్నా. నాన్న పెట్టిన నియమాలు తోసేయడానికి జంకుతున్నాను. చెల్లిపెళ్లికి వెడుతూ, దారిలో నిన్ను కలుసుకోవాలనీ, నీతో కాసేపు మాటాడాలని వుందనీ బావగారితో చెప్పాను. ఆయన చాలా మంచివారు. అలాగే పలుకరించి వెళ్లమన్నారు. నాన్నకీ విషయం తెలియకూడదు"

"నా గురించి యింకా తలిచేవారున్నారని తెలుసుకున్నాను. ధన్యుణ్ణక్కా!"







పెప్స్-వీటిలో హానికర ఓషధులు లేవు. పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
సి. జె. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-54 TEL

సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ, 86, సైనప్పనాయక వీధి, మద్రాసు-1

"ప్రేమించి పెళ్ళి చేసుకున్నానన్నమాటేగాని, సుఖానికి నోచుకోలేదురా తమ్ముడూ"

"నా కేమీవద్దు. మీ ఆదరణ చాలు. రాధ క్షేమం చాలు"

"నిన్ను చూస్తుంటే జాలి పుట్టుకొస్తుంది." అప్రయత్నంగా ఆమె కళ్ళనుండి నీళ్ళు కారాయి.

"నన్ను పెద్దవాణ్ణన్నావ్. నువ్వు పెదనాన్నావ్. తెలుసక్కా నీ మనసు నవనీతం. సుశీల పుట్టింది. అమ్మ కన్నుమూసింది. అమ్మలాగా పెంచావ్ మా యిద్దర్నీ. నా అక్క నువ్వు చూపించే సానుభూతితో కరిగిపోతున్నాను. బాధలన్నీ మరిచిపోతున్నాను"

"నగిరి మొన్నీమధ్య మా యింటికొచ్చాడు. వాడికీ నిన్ను చూడాలనివుంది. కాని నాన్నమాట వాడ్ని కట్టేసింది."

"నాన్నకెందుకింత పగ?"

"పగకాదు పట్టుదల"

"అమ్మ బ్రతికుంటే నాకింత అన్యాయం జరిగుండేదికాదు అమ్మ బ్రతికున్నరోజులు నాకు గుర్తున్నాయి అల్లరివాళ్ళతో తిరిగి సిగరెట్లు కాల్చానన్న కోపంతోనే నాన్న నన్ను కొట్టారు. నేనా దెబ్బలు భరించలేకపోయాను గావుకేకలు పెట్టాను. అమ్మ పరుగెత్తి వచ్చింది ఆవిడ మనసు ఆగలేదు. అడ్డు పడింది. నాకు తగిలే సగం దెబ్బలు ఆవిడకి తగిలాయి. 'నేను బ్రతికుండగా వాడినిలా చావకొట్టొద్దని ఆమె అన్న మాట నేను మరచిపోలేను అట్లాంటి అమ్మే ఇప్పుడు బ్రతికివుంటే నాన్న పట్టుదల సడలేదక్కా!"

"తమ్ముడూ!"

"నిజమక్కా! అమ్మవుంటే యింత విపరీతం జరిగుండేదికాదు .... నా గురించేంగాని వచ్చిన దానివి వచ్చినట్టే వుండాలి . స్నానం చెయ్యి, భోంచేసి కొద్దిగా నడుం వాల్చుదువుగాని బడలిక తీరి పోతుంది

* * *

"నిజంగా ఆ రోజులు మరిచిపోలేనక్కా! నీముందిలా కూర్చుంటే చిన్నప్పటిరోజులు గుర్తుకొస్తున్నాయి. నా కోసం పిచ్చిపిచ్చికథలు చెప్పేదానివి. చెప్పేకథని మధ్యలో ఆపి నన్ను ఏడిపించేదానివి. ఈనాడు కూడా నీ ముందిలా పసిపిల్లవాడినై పోవాలని వుంది. నీ వొళ్ళో తలపెట్టుకొని నువ్వు చెప్పే కథను వింటూ నిద్రపోవాలనివుంది" అతను నవ్వుతూ అన్నాడు.

"నువ్వు అమాయకుడిరా తమ్ముడూ! కష్టాలన్నీ ఒక్కసారిగా ముంచుకొస్తే మనిషి భయపడ్డం సహజం కాని వెలుగుని చూడాలనుకున్న ప్రతి మనిషి చీకటి గురించి తెలుసుకోవాలని వుంటుంది" అంది సావిత్రి

"నిలాటి మంచి అక్కయ్య లభించటానికి గత జన్మలో ఏదో పుణ్యం చేసుకున్నాను"

"ఎంతమాట చెప్పగల్గుకున్నావు. నీమీద ఎవరికీ కోపంలేదు. నాన్న తన పట్టు విడిచిపెట్టకొన్న హద్దు దాటి నిన్ను చేరదీసుకోలేరు నేనూ, శేష గిరి, ... నాన్నమీదవున్న గౌరవం చేత, భయంచేతనో, ఆయన మాటకి ఎదురు చెప్పలేకపోతున్నాం అంతేకాని ప్రత్యేకంగా నీమీద ఎవరికీ ఏ విధమైన పగగాని, ద్వేషంగాని లేదు."

"నిజమా?"

"ఇంత గాంభీర్యం నటిస్తున్న నాన్న హృదయంలో ఎంత బాధ రగులుతోందో నువ్వు అర్థం చేసుకోలేవు"

"నువ్వు మభ్యపెడుతున్నావ్"

"కాదు సత్యం చెప్తున్నా!— ఇంక నాకు వేళ అయింది. వెళ్ళేముందు నీ కష్టాలు తొలిగిపోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. ఇంద యీ రెండు వందలూ వాడుకో. ఇది బావగారే నీ కివ్వమని చెప్పారు. కాదనకు తీసుకో" అతని చేతిలో రెండువందల రూపాయల నోట్లు పెట్టింది సావిత్రి.

"నీ ఋణం ఎలా తీర్చుకోగలను" అన్నాడు అతను.

"అనుబంధానికీ, డబ్బుకీ ఋతవర్చుకు తమ్ముడు. డబ్బు చెయ్యలేనిపనులు చాలా వున్నాయి. అనుబంధం చెయ్యలేని పని ఏదీలేదు. బండికి టయిమయింది. స్టేషనువరకూ రా!" అంటూ ఆమె తెచ్చిన కొద్ది సామాను సర్దుకుంది. జట్కామీద స్టేషను చేరుకున్నారు.

---

హాలులో నాటక ప్రదర్శనము జరుగుతోంది. చూచేవారు చాల విసుగు చెంది ఉన్నారు. కథానాయకుడు కథానాయికతో అబ్బా తలనొప్పి, తలనొప్పి అంటూ రెండుచేతులతో తలను పట్టుకొన్నాడు. వెంటనే ప్రేక్షకలోకమునుండి ఒక సన్నని గొంతుక రేడియోలో వినబడినట్లు ఇలా వినపడింది. "తీసికొండి ఆస్ప్రో ఆస్ప్రో, ఆస్ప్రో"

పి. హనుమాన్, (విశాఖపట్నం)

---

సావిత్రి రైలెక్కింది రైలు కదిలింది రైలు దూరమయ్యేంతవరకూ చెయ్యూపుతూనే వున్నాడు రాంబాబు కనుమరుగయ్యాక కన్నీళ్ళు తుడుచుకొని యింటివైపు నడక సాగించాడు

అక్కయ్య తనకు తెలియని విషయాలు చాలా చెప్పింది ఆమె లోకాన్ని బాగా చదువుకుంది ఆమెలా తనికింత ధైర్యాన్ని చెప్పేవాళ్ళుంటే, తను మధన పడడు.

సుశీలపెళ్ళి యింకా నాలుగు రోజులుంది!

ఆ పెళ్ళికి అంతా వస్తారు అందరూ దంపతులను హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తారు

తనకా అర్హతలేదా?

ఎందుకులేదు తనూ వెళ్ళాలి సుశీలను వధువు రూపంలో చూడాలి ఆమెను ఆశీర్వదించి రావాలి

ఇదే విషయాన్ని రాధకి చెప్పాడు ఆమె విని అంది. "మీ రక్కడకు వెళ్ళడం నాకు నచ్చలేదు. పిలవని పేరంటానికి—"

"నన్ను పిలువకపోతే ఏం? నే వెళ్ళకూడదా? కూడదని ఎవరంటారు? నా చెల్లి పెళ్ళి నేను చూడకూడదా? ఏమైనాసరే వెడతాను."

"వెళ్ళండి. కాని. . . .యింట్లో నే నొక్కర్తినే, యింత జబ్బుతో. . . ."

"రాధా! నువ్వు నామీద అధికారం చేస్తున్నావా? నన్ను వెళ్ళనివ్వు. ఆ పెళ్ళిని చూడనివ్వు. ఒక్కరోజు... ఉదయంవెళ్ళి రాత్రికి వచ్చేస్తాను. అడ్డుచెప్పకు" అన్నాడతను.

తర్వాత ఆమెకు కావలసిన టానిక్కులు, ఇంట్లోకి వస్తువులు అన్నీ కొనుక్కొచ్చాడు. ఆరోజు అతను అనుభవించినంత ఆనందం గత రెండు సంవత్సరాల్లోనూ అనుభవించలేదు.

సుశీల పెళ్ళిరోజు.

ఆ ఊరు స్టేషన్లో రైలు దిగాడు రాంబాబు. చేతిసంచితో స్టేషను బయటకొచ్చాడు. పాలేరు రాముడు బండి కడుతున్నాడు. అతని బండితోపాటు మరో నాలుగైదు బళ్ళు అప్రక్కనే వున్నాయి.

"రాముడూ" అతని దగ్గరిగా వెళ్ళి పిలిచాడు రాంబాబు.

రాంబాబునిచూచి ఆశ్చర్యపోయాడు రాముడు.

"మీరా.....చినబాబూ" అని గొణిగాడు.

"బాగున్నావా?"

"ఉండండి. అన్నయ్యగారు స్టేషన్లో వుండారు. పిలుస్తా. . . .పెదబాబూ .... పెదబాబూ"అంటూ ప్లాట్‌ఫారమ్‌వైపువెళ్ళి శేషగిరిని తీసుకొచ్చాడు.తమ్ముణ్ణిచూస్తూ శేషగిరి గతుక్కుమన్నాడు.

"నువ్వు వచ్చావుట్రా! పెళ్ళివారు యీ రైలుకే వచ్చారు. బళ్ళు తీసుకొచ్చాం. రాముడూ నువ్వు వాళ్ళ సామాన్లని బళ్ళల్లోకి వట్టించుకో....... త్వరగా ......" అంటూ తమ్ముణ్ణి కాస్తదూరంగా తీసుకుపోయాడు.

"అందరూ వచ్చారు. నిన్నుకోరుకునేది ఒక్కటేరా.......చెల్లాయి నాకెంతో నీకూ అంతే. కాని అల్లరిచెయ్యకు. నిన్ను యీ పెళ్ళి చూడొద్దని శాసించను. పెద్ద మనుషులముందు రగడచేస్తే నాన్న అభిమానం దెబ్బతింటుంది. ఈమధ్య ఆయనే ఆరోగ్యం కూడా బాగాలేదు. అర్థంచేసుకోరా తమ్ముడూ!"

"నన్నంతనీచంగా వూహించకు అన్నాయ్!"

"అదృష్టవశాత్తు చెల్లాయికి మంచి సమ్మంధమే దొరికింది. అవతలివాళ్ళు. పరువూ ప్రతిష్ఠలూ కలవారు."

"నేను చీడపురుగునా? మీ అందరికీ . . ."

"ఉష్ ....నిన్ను ప్రార్థిస్తాను. ఏంమాటాడకు వాళ్ళు వస్తున్నారు" అంటూ తమ్ముణ్ణి హెచ్చరించాడు.

పెళ్ళివారు బళ్ళెక్కారు. బళ్ళు వూరివైపు కదిలాయి.

ఇంటిముందు ఆకర్షణీయంగా పందిరివేశారు. అలంకారం చాలా అందంగావుంది పెళ్ళిపీటలమీద వధూవరులు కూర్చున్నారు పురోహితులు మంత్రాలు చదువుతున్నారు. వాద్యాలు మోగుతున్నాయి. అంతా హడావిడిగా ఆనందంగా వుంది

పందిట్లో ఓమూలగా రాంబాబు నిలబడి పెళ్ళి చూస్తున్నాడు. అతని మనసిప్పుడు తృప్తిచెందింది.

అరటిఆకుల్లా ఆనందంతో మెరిసిపోతూన్నాయి. అప్పు టికే అక్కడక్కడ గుస గుసల దుమారం చెలరేగు తుంది.

"బాగున్నావా బావా!" అన్నారెవరో....

ఉలిక్కిపడ్డాడు. వెనుతిరిగి చూశాడు.

"నువ్వా పార్వతీ. నేనింకా ఎవరో అనుకున్నాను. అబ్బా చాలా పెద్దదానివైపోయినట్టున్నావు....." అని ఏమిటో చెప్పబోతూండగా—

"అమ్మాయ్ నీ కక్కడ పనేవిటి? ముందు లోపలికి పద!" అంటూ మావయ్య పార్వతిని యిం ట్లోకి తీసికెళ్ళిపోయాడు. వెళ్లబోతూ రాంబాబు వైపు అసహ్యంగా చూశాడు.

రాంబాబు తల దించుకున్నాడు. ఎవరో నవ్వారు చిన్నగా.

వరుడు వధువుమెళ్లో మంగళసూత్రం కట్టాడు. మంగళ వాద్యాలు మార్మోగిపోతూన్నాయి. అక్ష తలు వర్షంలా రాలాయి.

రాంబాబు తృప్తిగా గాలి పీల్చాడు.

సుశీల ఆ పెళ్ళి బట్టల్లో కళకళలాడుతుంది. ఏదో నవ్యత ఆమెను ఆవరించింది. చిన్నప్పుడు ఆమెను చీటికిమాటికి ఏడిపిస్తూండేవాడు. ఒక్కక్షణం గూడా వాళ్ళిద్దరికీ పడేదికాదు. కాని—రాంబాబు కని పించనిక్షణం సుశీలకు వెలితిగా వుండేది. ఎంత కీచు లాడినా రాంబాబుతోనే ఆడుకునేది. అలాంటి సుశీల ఇప్పుడు గృహిణి అయింది. రాంబాబు ఆనందించాడు.

ఒక్కసారి పందిరంతా గాలించిచూశాడు.

పీటమీదనిలబడి పెళ్లిచూస్తున్న బావగారుకళ్లతో పలుకరించారు. అన్నయ్య హడావిడిలో మునిగి పోయాడు. నాన్నసలు కనుపించడమేలేదు. వదిన వాళ్ళు దూరదూరంగా తిరుగుతున్నారు. ఎవరో పరాయివాడ్ని చూచినట్లు చూస్తున్నారు.

రాంబాబుకి అవమానమనిపించింది. అంతలోనే దాన్ని తోసిపారేశాడు. పెళ్లి చూచాడు. అందు కోసమే యిక్కడ కొచ్చాడు. చాలిది....

హఠాత్తుగా తన పాదాలను ఎవరో తాకినట్ట యింది. తొంగిచూచాడు.

సుశీల!......

"నన్నాశీర్వదించరా అన్నాయ్......" అంది సుశీల.

పందిట్లో సంచలనం కలిగింది.

అదేమీ గమనించలేదు రాంబాబు. అతని హృద యం గొంతుకలోకొచ్చి పడినట్టయింది. చెల్లాయి మీదవున్న ప్రేమంతా హృదయాన్ని బద్దలు కొట్టి నట్టయింది. ఏమాటా పైకిరాలేదు. తబ్బిబ్బై పోయాడు.

ప్రేమగా ఆమెను భుజాలతో లేవదీశాడు.

ఏదో అనబోయాడు. కాని అతనికి ఏడుపు ముంచుకొచ్చింది.

"సుశీ......."

పులి గాండ్రించినట్టయింది. రాంబాబు ఉలిక్కి పడ్డాడు. పెళ్లిపందిరంతా నిశ్శబ్దమయ్యింది.

కాస్త దూరంలో నాన్న కోపంతో వణికిపోతు న్నాడు!

'వాడెవడే నిన్ను ఆశీర్వదించటానికి. ముందిలా కదిలిరా......నీకున్నది ఒక్క అన్నయ్యే. వాకు మిగి లింది ఒక్కకొడుకే. అప్రాచ్యుడ్ని కన్నందుకు ఎందుకు వాతల నగిలిపోలేదని విచారిస్తున్నా. రా ముందు...."

నాన్నకు ఆవేశం ఎక్కువవుతుంది.

సుశీల నాన్నవైపు కదిలివెళ్ళింది కళ్ళు తుడుచు కుంటూ.

రాంబాబు అలాగే బొమ్మలా నిలబడ్డాడు.

"సిగ్గుండక్కర్లా....... ఎందుకొచ్చినట్టిక్కడికి? అన్ని సంబంధాలు తెంచుకున్నావ్‌గా. నీ కెవరూ లేరుగా. పో.....వెళ్ళిపోరా.......నా కంటికనిపించకు. వెళ్ళిపో.........నిన్ను చూడలేను. పో....కదలకపోతే చంపేస్తాను. వెళ్ళు" పెద్దగా అరిచి కుర్చీలో కూలబడిపోయాడు నాన్న.

"నాన్నా. . . . ." రాంబాబు బాధగా అన్నాడు.

"మీరిలారండి. లోపలికి పదండి నాన్నా" అంటూ ఆయన్ను లోపలికి తీసుకెళ్ళిపోయాడు శేషగిరి.

"కన్నతండ్రి ఎంత బాధ పడితేనేం. . . . పెళ్లాముందిగా చాలు. పుట్టరికానికి పుట్టికొట్టి, ఆదర్శం, గీదర్శం అని ప్రాకులాడి మళ్లీ ఏ ముఖంతో వచ్చావ్ నాయనా యిక్కడికి. వెళ్ళు. . .వెళ్ళు....." మావయ్య కసిగా అన్నాడు.

---

పిల్లాడు: అమ్మోయ్ కాకి సబ్బు ఎత్తుకుపోయింది.

తల్లి:- కొన్న స బ్బు కూడా ఎత్తుకు పోయిందా!

జి. సి. హెచ్. భాస్కర్ (కత్తిపాడు)

---

"మావయ్యా. . . . ." సావిత్రి కోపంగా అరి చింది.

"వాడినసటానికి నీ కెవరిచ్చారు అ ధి కా ర ం? మీ కసలు మ న సు లు న్నా యా? అమాయ కుడ్నిచేసి ఆడించేస్తున్నారు. ఇది న్యాయంకాదు మీకు" సావిత్రి చెడామడా అనేసింది.

"సావిత్రీ......నువ్విలా ఒక మూలొస్తావ్" బావ పిలిచాడు.

అందరూ ఏదో వింత జంతువును చూచినట్టు రాంబాబువైపు చూస్తున్నారు. రాంబాబుకి యింకా అక్కడే నిలబడాలనిలేదు. అలానిలబడితే యింకా ఎంతటి విపరీతాలైనా జరిగిపోతాయి.

అందుకే అతను ఆ పందిట్లోనుంచి నిర్జీవంగా కదిలాడు.

"ఒరే తమ్ముడూ!" అంది బాధగా సావిత్రి.

"అన్నాయ్........" ఏడ్వలేక ఏడుస్తుంది సుశీల.

దుఃఖాన్ని మింగుకుని అడుగులు లెక్కపెట్టు కుంటూ అతను వెళ్ళిపోయాడు.

* * *

రైల్లో కూర్చున్నాడన్నమాటేగాని అతని మన సంతా పెళ్లిపందిట్లోవుంది. పెద్దల వింత మనస్త త్వాలను పరిశీలిస్తుంది.

నాన్నకి, రాధకీ తనంటే ప్రేమ. ఇద్దరూ ప్రాణాలు పెట్టేవాళ్లే!

అయితే—

నాన్న తనమీద వున్న ప్రేమని 'ఎవరేమనుకుంటా రోనని' బలిచేసుకుంటున్నాడు.

రాధ 'ఎవరేమనుకున్నా సరేనని' తనని గాఢంగా ప్రేమిస్తుంది! తను కష్టపడుతుంటే చూడలేక తనని తనే తిట్టుకుంటుంది.

తనని పెంచి పెద్దచేసిన తండ్రి అవమానించాడు. పురుగుని చూచినట్టు చూస్తూన్నాడు. వెలి వేశాడు. అయినవాళ్లనెవర్నీ తనతో మాటాడొద్దని శాసిస్తూన్నాడు.

మధ్యలో వచ్చిన రాధ తన కోసమే బ్రతుకు తున్నట్టుంది. సర్వాన్నీ త్యజించి తననే ఆశ్రయిం చింది.

గుంటూర్లో రైలుదిగేవేళకి బాగా రాత్రయింది. గబగబా యింటికి వెళ్లాడు. ఇంటిదగ్గర గుమి గూడిన జనాన్ని చూడగానే గుమ్మందగ్గర ఆగిపోయి "ఏం జరిగిందని' ఆత్రంగా అడిగాడు.

"ప్రమాదం తప్పింది. గండం గడిచింది" అన్నా రెవరో.

అతను రాధ గదిలోకి పరుగెత్తాడు. మంచాన్ని అంటిపెట్టుకున్న రాధస్థితి దైన్యంగావుంది.

అతని గుండె నీరైపోయింది.

"రాధా! నే వచ్చాను రాధా!" అంటూ గావుకేక పెట్టి ఆమెమీద వాలిపోయాడు.

"ఉష్! మాటాడించకు. ఇప్పుడే స్పృహలోకి వచ్చింది. అయినా యీ స్థితిలో వంటరిగా విడిచి నీ పెత్తనాలేవిటి బాబూ! డాక్టరు వచ్చివెళ్లారు. మరేం పర్వాలేదని చెప్పారు. భయపడకు" ఇంటా విడ అన్నారు

"తప్పంతా నాదే పిన్నిగారూ! రాధ వద్దన్నకొద్దీ వినిపించుకోకుండా వెళ్లాను. ఇంకెప్పుడూ యిలా విడిచి వెళ్ళను. బుద్ధొచ్చింది—రాధ బ్రతకాలి పిన్ని గారూ!" అంటూ వలవల ఏడ్చాడు రాంబాబు.

"ఊరుకో బాబూ. . . . . ఊరుకో........ ఆమెను గాబరాపెట్టకు. డాక్టరు మందిచ్చివెళ్లారు. ఈ మాత్రలు గంటకొకటి చొప్పున వాడమన్నారు. ఇందు. వస్తానింక" అంటూ ఆమె వెళ్ళిపోయింది.

నిమిషాలు గడిచాయి.

"రాధా. . . . .ఇటుచూడు. నే వచ్చానురాధా!"

ఆమె నిమ్మదిగా కళ్ళు విప్పింది. చిరునవ్వుతో అంది.

"కడసారిగా. . . . .మిమ్మల్నిచూచేభాగ్యం నా .. కుంది రాం!"

"నువ్వు బ్రతుకుతావ్ రాధా! భయపడకు"

"పోకన్నానదు . . .దేహమే. . . .విధంబున. . . . పోషించి. . . . ."

"అలా అనకు రాధా! నువ్వు పోతే నే బ్రతకలేను. నా కెవ్వరూ వద్దురాధా! నువ్వు కావాలి. నీ కోసమే నేను. . . . ."

ఆమె జాలిగా అతనివైపు చూచింది. . . .

"అదృష్టం నాది. . . . .చివరిక్షణంవరకూ . . . మీ హృదయంలో చోటు. . . . .పోగొట్టుకోలేదు..

ఆమె బరువుగా కళ్ళు మూసుకుంది. ★